ముద్దమందారం లాంటి అమ్మాయిని ుందు నిలబెట్టుకుని కన్నార్పకుండా ూడగలిగే భాగ్యం ఎంతమందికుంటుం ది?

రాధిక! ఎంత అందంగా ఉంది ఆ పేరు!

# పెద్దలకు మాత్రమే



# బుర్రా గోపాలకృష్ణ
# ముద్దమందారం

## సెంటర్ సెన్సేషన్

దేవలోకంలో విహరించే అప్సరస దారితప్పి భూమిమీద వాలిందా అన్నట్టు అందమంతా మూర్తీభవించి అతడి ముందు నిలబడి ఉంది ఆమె!

అచ్చెరువొందించే ఆమె అందాన్ని అన్ని కోణాలనుంచీ పరికిస్తూ తలమునకలైన పరవశంలో తబ్బిబ్బైపోతున్నాడు రమేష్!

పసిమి రంగు ఛాయలో దోర ఎరుపు కలబోసిన ఆమె మేని రంగు నాజూకు లావణ్యాల్ని మెరుగులుగా అద్దుకుంది. మృదువైన చెక్కిళ్ళలో మందారాలు కనిపిస్తున్నాయి. తేనెలూరే లేత పెదవులు గులాబీల్ని మరిపిస్తున్నాయి. కొనదేలిన ముక్కులో సంపెంగలు పూస్తున్నాయి. విశాలమైన కాటుక కళ్ళలో నక్షత్రాలు మెరుస్తున్నాయి. పొడవాటి నీలి కురుల్లో కారుమేఘాలు దోబూచులాడుతున్నాయి. శంఖంలా నిడుపైన నున్నటి మెడ, మహోన్నత శిఖరాల్లో ఎత్తైన వక్షోజాలు, కొండల్లో వాగులా సన్నటి నడుము, కొండ చరియల్లా దృఢమైన పిరుదులు — ప్రకృతి రూపుదాల్చిన స్త్రీ మూర్తిలా ఉందామె!

ఆమె అణువణువూ అందమే! ఆమె ప్రతి కదలికా సౌందర్యమే!

చేష్టలుడిగి చూస్తూ నిలబడిపోయిన అతణ్ణి చూసి చిన్నగా నవ్వుకుంది రాధిక.

ఇంకాస్త ఏడిపించాలనుకుంది.

చూపులో చూపు కలిపి సమ్మోహనంగా చూసింది.

నాజూకు పెదవుల్ని కొద్దిగా విరిచి అలవోకగా నవ్వింది.

తుఫాను తాకిన సముద్రంలా అలజడి చెలరేగింది అతడిలో. ఉవ్వెత్తున లేచే కెరటాల్లా ఉద్రేకం పరవళ్ళు తొక్కింది. మహోధృత వేగంతో ఎగసిన పెనుగాలిలా ఆవేశం కట్టలు తెంచుకుంది.

మారుతున్న అతని వాలకాన్ని చూసి చిద్విలాసంగా నవ్వుకుంది. ఉద్రేకంతో ఎర్రబడిన ముఖాన్ని ముచ్చటగా చూసింది. ఎంతటి వాళ్ళనైనా సమ్మోహితుల్ని వెయ్యగల తన అందానికి మనసారా గర్వపడింది.

అతడు ఒక అడుగు ముందుకి వేశాడు.

కంగారు పడింది. "శృతి మించుతోంది వ్యవహారం. ఇక బ్రేకు వెయ్యాలి" అనుకుంది.

ముఖంలోకి సీరియస్‌నెస్ తెచ్చుకుంది. కళ్ళు తీక్షణంగా పెట్టింది. "ఇంకా ఎంత సేపు ఇలా నుంచోవాలి?" చిరాకు పడిపోతున్నట్టు అడిగింది.

అతడి అడుగు అక్కడే ఆగిపోయింది. పరిసరాలు గుర్తొచ్చాయి. విచక్షణ మేలుకుంది.

"సారీ?" అన్నాడు.

ప్రొఫెషనల్‌గా ఆమెకేసి మరోసారి చూసి కుంచెలూ రంగులూ చేతిలోకి తీసుకున్నాడు.

కాన్వాసుపైన చకచకా గీతలు గియ్య సాగాడు.

తదేక దీక్షగా అతడు తన చిత్రాన్ని గీస్తుంటే చిత్తరువులా చూస్తూ నిలబడిపోయింది రాధిక.

ఇంతవరకూ తను చూసిన రమేష్‌లా లేడిప్పుడతను. ముఖంలో ఆ వికారమూ, ఉద్రేకమూ ఏమీ కనిపించడంలేదు. ఏకాగ్ర దృష్టితో కళాసృష్టి చేస్తున్న మహా తపస్విలా ఉన్నాడు!

తనని తాను మరిచి అతణ్ణే చూడసాగింది ఆమె!

చిరుగాలికి ఎగురుతున్న ఉంగరాల ముంగురులు విశాలమైన నుదుటిమీద చిత్రంగా ఆడుతున్నాయి. విల్లులా వొంగిన కనుబొమ్మల క్రింద చురుకైన చిన్నకళ్ళు సూదంటు రాళ్ళలా ఆకర్షిస్తున్నాయి. నున్నగా మెరుస్తున్న బలమైన చెంపలు నీరెండపడి నిగనిగలాడుతున్నాయి. తీర్చిదిద్దిన ముక్కు సూటిగా ముందుకి పొడుచుకొచ్చి ప్రపంచాన్ని జయిస్తాననంటోంది. వొంపు తిరిగిన పెదవులు గండు తుమ్మెదల్లా, ఆపైన వొత్తుగా పెరిగిన మీసాలు తుమ్మెద రెక్కల్లా అనిపిస్తున్నాయి. పసిడి వన్నె ఛాయతో దృఢమైన దేహంతో మగసిరి ఉట్టిపడుతున్న అతని రూపం ఆమె మనసులో చెరగని ముద్ర వేసుకుపోతోంది!

అరగంట తర్వాత అతడు కుంచెలూ రంగులూ పక్కన పెట్టి ఒళ్ళు విరుచుకున్నాడు.

"అయ్యిందా?" ఆత్రతగా అడిగింది

"అయ్యింది!"

ఒక్క పరుగున వచ్చి తన చిత్రం ఎలా వచ్చిందో చూసుకుంది. రూపురేఖలు బాగానే వున్నాయి కాని ఏవిటో వెలతెలా పోతున్నట్టుంది!

"అప్పుడే పూర్తవలేదు. ఇంకా రంగులు వెయ్యాలి! మెరుగులు దిద్దాలి!" అన్నాడు.

అతడు గీసిన బొమ్మలో తన సొంపులు ఎలా ఒంపులు తిరిగాయో చూసుకుంటోందామె!

***

నెలరోజుల తర్వాత.

"నా చిత్రం పూర్తి చెయ్యరా?" గద్దింపుగా అడిగింది రాధిక.

చిన్నగా నవ్వాడు రమేష్. "తప్పకుండా పూర్తి చేస్తాను" తాపీగా అన్నాడు.

నిమ్మకు నీరెత్తినట్టున్న అతడి వాలకాన్ని చూసి చిరెత్తుకొచ్చిందామెకి!

ఇప్పటికి నెల రోజులనుంచీ తను రోజూ వస్తోంది. తన చిత్రం ఎప్పుడు పూర్తవుతుందా అని ఆత్రంగా ఎదురు చూస్తోంది. కాని అసలు అతడు దాన్ని మళ్ళీ ముట్టుకోందే! ఇదిగో, అదిగో అంటూ గడి పేస్తున్నాడు. కాన్వాసు తీసి పక్కన పెట్టేశాడు. దుమ్ము కొట్టుకుపోకుండా పైన గుడ్డ మాత్రం కప్పాడు!

ఉడుకుమోత్తనం వొచ్చేస్తోందామెకి!

ఉన్నట్టుండి మరో ఆలోచన వచ్చింది


అతడికి తన చిత్రం మీద ఇంట్రెస్టు పోయిందేమో? తన అందం అతణ్ణే కదిలించడం మానేసిందేమో?

కొండంత దిగులు పేరుకుపోయింది ఆమె గుండెల్లో!

చిత్రంకోసం కాదు. మనసులో ముద్రించుకుపోయిన అతడి రూపం చుట్టూ ఎన్నో ఊహలు అల్లుకుంది. ఊహాలోకాల్లో తేలిపోతూ ఎన్నెన్నో మేడలు కట్టుకుంది. తన ఊహలు ఊహలుగానే మిగిలిపోతాయా? కట్టుకున్న మేడలు గాలిలోనే కూలిపోతాయా?

తనని అందరూ అందగత్తె అంటారు అతణ్ణే ఆకట్టుకోలేని తన అందం

**ఆంధ్రభూమి సెంబర్ సెన్సేషన్ కథ రెండవ పేజీ చదువుతున్నారు**



ఎందుకు?

ఆమెకి దుఃఖం వచ్చేస్తోంది!

"ఏమిటిలా ఉలుకూ పలుకూ లేకుండా కూర్చుండి పోయారు?" రెండు కప్పుల్లో కాఫీ తెచ్చి ఒకటి ఆమె చేతికిస్తూ అన్నాడు రమేష్.

యాంత్రికంగా కప్పు అందుకుంది. "ఏం లేదు!" ముక్తసరిగా చెప్పింది.

"నేనోమాట చెప్పనా?"

"ఏమిటి" అన్నట్టు తల ఎత్తి చూసింది.

"మీరు చాలా అందంగా ఉంటారు!"

తనేం వింది? ఒక్కసారి ఆమె ముఖంలో వెయ్యి వోల్టులకాంతి వచ్చేసింది! కూలిపోతున్న మేడల్ని ఎవరో చేతితో పట్టి నిలబెట్టినట్టనిపించింది.

"అందమైన మీ బొమ్మ చూసుకోవాలని ఆతృతగా ఉంది కదూ?"

"ఔను!" ఆశగా చూసింది.

లేచివెళ్ళి పక్కగది తలుపు తీశాడు.

"ఇలా రండి!"

"ఎక్కడికి?"

"రండి చెబుతాను!"

ఒక్క క్షణం సందేహించింది. అంతలోనే ఒక నిర్ణయానికొచ్చింది. లేచి ముందుకి నడిచింది.

అది అతడి ప్రయివేటు రూంగా అర్థం అయింది. నీట్‌గా సర్దివుంది. గోడకి అతడి చిత్రాలు కాబోలు తగిలించి ఉన్నాయి. కొన్నిటిమీద పరదాలు కప్పివున్నాయి.

ఒక చిత్రం ముందుకి తీసుకెళ్ళాడు.


"అందం అంటే ఏమిటి?" పరదా తియ్యకుండా ప్రశ్నవేశాడు.

"అంటే?" అర్థం కానట్టు అడిగింది.

"ఇప్పుడు మీరు ఈ చీర కట్టుకున్నారు. చాలా అందంగా ఉన్నారు. అందం చీరలో ఉందా? మీలో ఉందా?

అతడి భావం అర్థం అయింది.

"చూసే వాళ్ళ కళ్ళల్లో ఉంది!" ఏటూ తేలకుండా సమాధానం చెప్పింది.



**ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు**

"ఐతే నా కళ్ళకు కనిపించిన మీ అందం ఈ చిత్రంలో ఉంది. చూసుకోండి! కానీ ఒక షరతు! నన్ను తిట్టకూడదు!" నవ్వుతూ అని పరదా తొలగించాడు.

"ఎదురుగా కనిపించిన తన రూపాన్ని చూసి సిగ్గుపడిపోయిందామె! పూర్తి నగ్నంగా ఉంది అది?"

"ఛీ!" అంటూ కళ్ళు మూసేసుకుంది!

"సహజ సౌందర్యాల్ని చూసి సిగ్గుపడకూడదు. కళా దృష్టితో చూడండి. పోనీ కాసేపు ఆ చిత్రం మీది కాదనుకోండి. అందులో అందాలు సహజంగా ఉన్నాయో లేదో చూసి చెప్పండి' ' అన్నాడు.

తల ఎత్తి మళ్ళీ చూసింది.

. అతడు చెప్పింది నిజమేననిపించింది. నగ్నత్వం తప్ప ఆ చిత్రంలో అసహజం ఏమీలేదు. అది తను కాదనుకుంటే అశ్లీలంగా కూడా అనిపించడంలేదు. అందమైన ఒక యువతి విరహంతో వేగుతూ ప్రియుడికోసం ఎదురుచూస్తున్నట్టుంది. ఆ ముఖంలో ఎంత తపన! ఆ కళ్ళల్లో ఎంత నిరీక్షణ! ఆమె కళ్ళే కాదు. శరీరంలోని ప్రతీ అంగమూ ప్రియుడికోసం ఎదురుచూస్తున్నట్టున్నాయి! ఎంత బాగా గీశాడు!

'అసలు తనని చూడకుండా నన్ను నగ్నం చిత్రం ఎలా గీయగలిగాడు?" ఆశ్చర్యంగా ఉందామెకి!

"ఇది చూడండి!" మరొక చిత్రం తీసుకొచ్చి ఆమెముందు పెట్టాడు.

అదీ తన చిత్రమే!

వెల్లి విరిసిన ప్రకృతిమధ్య లీలగా కలిసిపోతూ కాన్వాసంతా నిండిపోయి కనిపిస్తోంది తన రూపం! కెరటాల్లా ఎగురుతున్న కురులతో గాలిలో తేలుతూ నిండు యవ్వన భారంతో వెదుకుతోంది! వసంతంలో విరబూసిన ప్రకృతి వయసొచ్చిన కన్నెపిల్లలా వరుడికోసం వెదుకుతున్నట్టుంది. అదికూడా నగ్నంగా ఉంది.

"ఇది చూడండి" ఇంకొక చిత్రం ఆమె ముందుంచాడు.

ఆంధ్రభూమి
సెంటర్ సెన్సేషన్
కథ నాల్గవ పేజీ
చదువుతున్నారు

"ఇన్ని చిత్రాలు గీశాడా?!" అబ్బురపడిపోతోంది!

విరహవేదన భరించలేక రెండు చేతులూ పైకెత్తి ప్రార్థిస్తున్న యువతి రూపంలో తను! ఆ ప్రార్థనలో ఎంత ఆవేదన! ఆ కళ్ళల్లో ఎంత ఆర్తి!

వరసగా ఎనిమిది చిత్రాలు ఆమె ముందు పెట్టాడు రమేష్! ఒకదాన్ని మించి ఒకటి అందంగా ఉన్నాయి! తనలోని సౌందర్యాలు అన్ని రకాలుగా అతడు తనముందు ప్రదర్శిస్తోంటే పట్టలేని ఆనందంతో పరవశించిపోతోంది. మనసు పురివిప్పిన నెమలిలా లేచి నాట్యం వెయ్యసాగింది.

"నీ అంత అందంగా ఉన్నాయా బొమ్మలు?" ఆమె ముందుకు వస్తూ అన్నాడు రమేష్.

ఆరాధనగా అతడికేసి చూసింది.

"లేదు! నన్ను మరింత అందంగా ఈ బొమ్మల్లో చూపించారు."

"హమ్మయ్య! విడలావనుకొన్నాను" నవ్వాడు.

"జానూ, నా చిత్రాలు నగ్నంగా ఎందుకు వేశారు?" కోపం తెచ్చుకుంది.

"అది ప్రకృతి రూపం. స్త్రీ ప్రకృతికి ప్రతిరూపం!" మహాయోగిలా ముఖం పెట్టి అన్నాడు.

"ఈ చిత్రంలో ఆమె ఎవరికోసం నిరీక్షిస్తోంది? ఎందుకు కళ్ళల్లో అంత ఆర్తి?"

"పురుషుడికోసం!"

"పురుషుడికి ఆమె కళ్ళల్లో ఆర్తి కనబడలేదా? ఎప్పటికి కనికరిస్తాడు?"

"ప్రకృతి ఆహ్వానిస్తేనే కాని పురుషుడు రాడు!"

అతడికేసి చూసింది. ఆమె కళ్ళలో విప్పిల్లాయి.

"ఆర్తి ఆహ్వానం కాదా? ఈ పిలుపు చాలదా?" కళ్ళల్లో కళ్ళు పెట్టి అడిగింది.


అతడు రెండు చేతులూ ముందుకు చాపాడు!

ఆమె వచ్చి అతడి గుండెలమీద వాలిపోయింది!

అతడి బాహువులామెని తన గాఢ పరిష్వంగంలో ముట్టుముట్టేశాయి!

వచ్చేవారం మరో
సెంటర్ సెన్సేషన్.*

A



బంటీ గారంగా అడిగాడు.

"అక్కయ్యా అక్కయ్యా— 'వూ' అనవూ?"

వూ

"ఎందుకురా?"

"నీచేత 'వూ' అనిపిస్తే వందరూపాయాలిస్తానన్నాడు మన ఎదురింటి రమేష్"

—గడ్డం వెంకటేశ్వర్లు, (ఒంగోలు)

